క్లుప్తంగా

అంగడి వేలం

తరిగొప్పుల: మండలకేంద్రంలో ప్రతీ మంగళ వారం నిర్వహించే అంగడి వేలంను బుధ వారం సర్పంచ్ దామెర ప్రభుదాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీఓ అలాం హాజరై తై బజార్‌కు వేలం నిర్వహించగా మండలకేం ద్రానికి చెందిన సుంకరి యాదగిరి రూ.1,59,500లకు కైవసం చేసుకున్నట్లు పం చాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి తెలిపారు. ఉప సర్పంచ్ అంకం శ్రీనివాస్, చిలువేరు లింగం, నేతుల సత్తయ్య వార్డు సభ్యులు జోసఫ్, భీమా నాయక్, కొంరయ్య, దయాకర్, శ్రావణ్‌రెడ్డి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట: మండల కేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే సంతకు సంబంధించిన వేలంలను నిర్వహించినట్లు కార్యదర్శి అనిల్ రాజ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రం లోని జీపీ కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటలో పలువురు పోటీ పడ్డారు. తైబజార్‌కు రూ.3.50 లక్షలు, పశువుల రహదారికి రూ. 5.50 లక్షల వేలం రాగా సరైన వేలం పాట రానందున వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ వేలంను తిరిగి 31వ తేదీన నిర్వహిస్తామని చెప్పారు. సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, వార్డు సభ్యులు ఉన్నారు.

మొక్కుబడిగా మరమ్మతులు



తరిగొప్పుల: మండలం లోని మరియా పురం నుంచి బొత్తలపర్రె శివారు వరకు జనగామ– హుస్నాబాద్ రహదారిపై చేపట్టిన బీటీ రోడ్డు మరమ్మతు పనులు మొక్కుబడిగా సాగుతున్నాయి. పనులు చేపట్టిన గుత్తేదారు మండలకేంద్రం ప్రధాన కూడలిలో పాత రోడ్డు ఉన్న విధంగా పూర్తి స్థాయిలో బీటీ రోడ్డుపై తారు పోయకుండా సగం వరకే పోస్తున్నాడని ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి తెలిపారు. నిబంధనల ప్రకారం మంజూరైన విధంగా బీటీ రోడ్డు మరమ్మతు పనులు చేయాలని కోరారు. ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారులు చొరవతీసుకోవాలని కోరారు.

బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సైదులు మృతి



దేవరుప్పుల: మండలంలోని రామరాజుపల్లికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జిల్లా సైదులు అనారోగ్యంతో బుధవారం మృతి చెం దాడు. కాగా, బీఆర్ఎస్ మండల నాయకుడు, బాల్‌బ్యాడ్మింటన్ రాష్ట్ర అసోసియేషన్ సభ్యుడు పల్లా సుందర్‌రామిరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 20 వేల ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ బం డి స్నేహ నర్సింహ, ఎంపీటీసీ మేడ కళ్యాణివే కంటేష్, గ్రామ ఇన్‌చార్జి నర్సింహ, గ్రామ శాఖ అధ్యక్షుడు తోకల రాజు, ఉపాధ్యక్షులు నాగ రాజు, దాసగాని బాలరాజు, బోయిని రాజు, భరత్ గౌడ్, లింగ స్వామి, మహేష్ ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి



జనగామ/రఘునాథపల్లి/బచ్చన్నపేట/ జఫర్‌గఢ్/లింగాలఘణపురం: తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ వేడుకలను జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా పార్టీ జెండాలను ఎగురవేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ టీడీపీ హయాంలో పేదలకు ఎన్నో సంక్షేమ పథ కాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకవచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లాదుర్గం వెంకటేశ్వర్లు, జన గామ నియోజకవర్గ ఇన్‌చార్జి రామిని హరీష్, పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య, మం డలాల అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య, రాపర్తి యాకయ్య, నీలం భిక్షపతి, ల్యాబ్ వెం కన్న , నాయకులు పాల్గొన్నారు.

'ఎర్రబెల్లి అభిమానిగానే ఉంటా..'

కొడకండ్ల: తన జీవితాంతం రాష్ట్ర పంచాయ తీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభిమానిగానే ఉంటానని మండల వైస్ ఎం పీపీ మిట్టపల్లి వీరస్వామి తెలిపారు. బుధ వారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనంటే గిట్టని కొంతమంది కొద్ది నెలలుగా దయన్నపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తున్నా రని, దయన్న తనకు దేవుడితో సమానమని, ఆయన నియోజకవర్గానికి వచ్చినప్పటి నుంచి అడుగుజాడల్లో నడుస్తున్నానని, మార్కెట్ డైరె క్టర్, ఏడునూతుల ఎంపీటీసీ, మండల వైస్ ఎంపీపీగా తనకు అవకాశం కల్పించిన మహో న్నత నాయకుడని వీరస్వామి తెలిపారు. తనపై చేస్తున్న దుష్ప్రచారానికి ఎంతో మనోవే దన చెందానన్నారు.

శ్రీరామనవమికి ఆలయాల ముస్తాబు



జనగామ: పాతబీటు బజారులో సీతారామ కల్యాణం కోసం చేసిన ఏర్పాట్లు



జనగామ: అమ్మకానికి సిద్ధంగా ఉన్న సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ విగ్రహాలు



రఘునాథపల్లి: దొడ్డిగుట్టపై కల్యాణానికి ముస్తాబైన అయోధ్యరామచంద్రస్వామి ఆలయం

జనగామ : శ్రీరామనవమి వేడుకలకు జిల్లా వ్యాప్తం గా ఆలయాలు ముస్తాబయ్యాయి. జిల్లా కేంద్రం పాతబీటు బజారులో నేటి (గురువారం) శ్రీ రామ నవమికి సర్వం సిద్ధం చేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కమిటీ ఆధ్వర్యంలో 70 ఏట శ్రీ రామ పట్టాభిషేకం, కల్యాణ వేడుకలకు వైభవోపేతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామి వారి కల్యాణ తంతును కనులారా వీక్షించేందుకు జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తారు. దీంతో పాటు ధర్మశాల, శ్రీ సంతోషీమాత, బాణాపురం శ్రీ వెంక టేశ్వర స్వామి, గుండ్లగడ్డ ఉమామహేశ్వరస్వామి ఆలయాలతో పాటు అన్ని మండలా ల్లో శ్రీరామన వమి వేడుకలకు ముస్తాబు చేస్తున్నారు. కాగా పట్టణంలోని శ్రీసీతారామ,లక్ష్మణ, ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాల అమ్మకాలు జోరందుకు న్నాయి.

తాటికొండలో..

స్టేషన్‌ఘన్‌పూర్: శ్రీరామనవమి పర్వదినం సంద ర్భంగా మండలంలోని తాటికొండలోని ప్రసిద్ధ శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం, స్థానిక శ్రీ తిరుమలనాథస్వామి దేవస్థానం, శివునిపల్లి నగరే శ్వరాయలంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో దేవస్థానాల కమిటీలు, భక్తుల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. ఈ సందర్భంగా మండలంలోని తాటికొండ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం వద్ద చేస్తున్న ఏర్పాట్లను కార్యనిర్వాహక అధ్యక్షుడు రాపోలు మధుసూధన్‌రెడ్డి, దేవస్థాన కమిటీ చైర్మన్ మ్యాకల మల్లేశంయాదవ్ తదితరులు పరిశీలించి మాట్లా డారు. ఐలోని సుధాకర్, పోకల నారాయణ, టీఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పొన్నం శ్రీనివాస్, కుసుమ రమేష్, సత్యం, రాజేందర్ పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న కమిటీ బాధ్యులు

ఏర్పాట్లు పూర్తి

రఘునాథపల్లి: రాములోరి కల్యాణానికి రఘునాథ పల్లి శివారులోని దొడ్డిగుట్టపై శ్రీ అయోధ్యరామచం ద్రస్వామి ఆలయం ముస్తాబైంది. సర్పంచ్ పోకల శివకుమార్ బుధవారం గ్రామపెద్దలు, వార్డు సభ్యు లకు ఆహ్వాన పత్రాలను పంపిణీ చేశారు.

నేడు వల్మిడిలో రాములోరి కల్యాణం



భక్తుల కోసం ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు

పాలకుర్తి టౌన్/పాలకుర్తి: పాలకుర్తి మండలం వల్మిడిలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయం (దక్షిణ అయోధ్యగా)లో 30న సీతా రాముల కల్యా ణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభంగా నిర్వహిం చేందుకు ఆలయ పాలక మండలి, అధికారులు ఏర్పట్లు పూర్తి చేశారు. 30న సీతారాముల కల్యాణం ,31న గరుడ సేవా, ఏప్రిల్ 1న గరుడసేవా,2న సుదర్శన నరసింహ హోమం,3న పూర్ణాహుతి, చక్ర వరి, 4న పారువేట, దోపోత్సవం,5న ఆలయ ప్రవేశం నిర్వహించనున్నరు. శ్రీరామనవమి రోజున కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర పంచాయ తీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఉషా దంపతులు హజరై పట్టు వస్త్రలు సమర్పించను న్నరు. భద్రాచలం తరహాలో ఆలయంలో నిర్వహిం చే రాములోరి కల్యాణానికి అధికారులు ఏర్పట్లు చేస్తున్నారు.

గ్రామీణ విద్యాలయాల్లో ఆణిముత్యాలు

దేవరుప్పుల: గ్రామీణ ప్రాంత విద్యాలయాల్లోనే ఆణిముత్యాలు వెలికివస్తాయని జిల్లా విద్యాధికారి కె.రాము అన్నారు. బుధవారం మండలం కేంద్రం లోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ హైస్కూల్ 16వ వార్షికోత్సవ సమావేశానికి కరస్పాండెంట్ టి.పాండుకృష్ణ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మారు తున్న కాలానుగుణంగా విద్యావ్యవస్థను పటిష్టం చేస్తూ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు పునాదులు వేయాలన్నారు. అనంతరం పలు విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జ్ఞాపిక లను అందజేశారు. ఎంపీపీ బస్వ సావిత్రి, సర్పంచ్ లు బిల్లా అంజమ్మ, మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ టీసీ తోటకూరి రేణుక కిష్టయ్య,మాజీ ఎంపీపీ సోమన్న, పెద్దారెడ్డి, బాల్‌బ్యాండ్మింటన్ అసోసియే షన్ స్టేట్ మెంబర్ పల్లా సుందర్‌రామిరెడ్డి, జిల్లా పరీక్షల విభాగం అధికారి బయ్యా అర్జున్‌కుమార్, రిటైర్డ్ టీచర్ రమేష్‌శర్మ, యాజమాన్య ప్రతినిధి యాదయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



దేవరుప్పుల: మాట్లాడుతున్న డీఈఓ కె రాము

ఎస్పీఆర్‌లో వార్షికోత్సవ సంబురాలు

జనగామ: జనగామ పట్టణం సూర్యాపేటరోడ్డు ఎస్పీఆర్ స్కూల్‌లో బుధవారం వార్షికోత్సవ సం బురాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల అడ్మి నిస్ట్రేటివ్ ఆఫీసర్ కీర్తి వీరేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అక్షరవనం రీసెర్చ్ హెడ్ విప్పల శ్రీపతిరెడ్డి, లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలకు చదువుతో పాటు ఆరోగ్యం, ఆనందం, ఎలా ఉండాలనే దానిపై తరగ తులను నిర్వహించాలన్నారు. విద్యార్థులు సాంస్కృ తి కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపాల్ ఉపేం దర్‌బాబు, డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, ప్రమోద్‌రెడ్డి, కేపీఎల్ఎన్‌రెడ్డి, ప్రభాకర్, కృష్ణ, ఉపాధ్యాయ బృం దం పాల్గొన్నారు.



జనగామ: వేడుకలను ప్రారంభిస్తున్న అతిథులు

కురుమలకు పెద్దపీట

జనగామ: జనగామ నియోజకవర్గంలో కురుమ లకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పెద్దపీట వేశాడని కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎంసీ చైర్మన్‌తో కలిసి సంపత్ మాట్లాడారు. కొమురవెల్లి ఆలయ చైర్మన్లు గా ఇద్దరికి అవకాశం కల్పించిన ముత్తిరెడ్డి, మున్సిపల్‌లో 6గురు కౌన్సిలర్లకు అవకాశం ఇచ్చా డన్నారు. ఏఎంసీ చైర్మన్ సిద్దులు మాట్లాడుతూ జన గామ నియోజక వర్గంలో కురుమలు, ముదిరాజ్, గౌడ, వైశ్య, దళిత, మైనార్టీ ఇలా కులాల వారిగా ప్రాతినిథ్యం వహించేలా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాద గిరిరెడ్డి అవకాశం కల్పించాడన్నారు. ఏఎంసీ డైరె క్టర్ సేవెల్లి మధు, కౌన్సిలర్ పేర్ని స్వరూప, నాయ కులు చిన్నం నర్సింహులు, మల్లేశం, శ్రీశైలం, లెనిన్, ఆలేటి రాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

పంటలను రక్షించుకోవాలి



మాట్లాడుతున్న విద్యాకర్‌రెడ్డి

బచ్చన్నపేట : అన్నదాతలు సాగు చేసిన పంటలను రక్షించుకోవడానికి సస్య రక్షణ చర్యలను చేప ట్టాలని మండల వ్యవసాయ అధికారి విద్యాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లింగంపల్లిలో దేశ్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎన్ ఐపీహెచ్ఎం, బీసీఐ సహకారంతో రైతులకు పురు గుల మందుల స్ప్రేపై వివరించారు. సర్పంచ్ కుం దెన మల్లేశం, ఏఈఓ కరుణాకర్, దినేష్‌రెడ్డి, రైతు లు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉన్నవారే రాణిస్తారు

నర్మెట: శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నవారే అన్నిరంగాల్లో రాణిస్తారని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు జి.పద్మ అన్నారు. పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా స్థానిక కేజీబీవీలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజ రైన ఆమె పాఠశాల పరిసరాలతోపాటు రికార్డులను పరిశీలించిన అనంతరం మాట్లాడారు. చిరుధాన్యా లను నిత్యం, సీజన్ల వారీగా లభించే పండ్లు, కూర గాయలను తీసుకోవడంవల్ల విలువైన పోషకాలు లభించి రోగ నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పా రు. సర్పంచ్ పావనీ జయరాం, ఏసీడీపీఓలు విజయలక్ష్మి, విక్టోరియా, సూపర్‌వైజర్ సునిత, ఎస్ఓలు బైరోజు రజిత, ఎస్.రజిత, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, విజయ పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పద్మ

చిరుధాన్యాల్లో పోషకాలు అధికం

స్టేషన్‌ఘన్‌పూర్: చిరుధాన్యాలు సమతుల పోష కాలు కలిగిన ఉంటాయని, ప్రతి ఒక్కరూ వినియో గించాలని ఐసీడీఎస్ డీడబ్ల్యూఓ జయంతి అన్నా రు. రాఘవాపూర్‌లో పోషణ పక్షం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్ సంధ్యారాణి, సర్పంచ్ కందుల శ్రీలత, ఉపసర్పంచ్ కాసాని మల్లయ్య, పం చాయతీ కార్యదర్శి అనూరాధ, అంగన్‌వాడీలు సుకన్య, అనసూర్య, ధనలక్ష్మీ, పద్మ పాల్గొన్నారు.

రఘునాథపల్లి: మండలకేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జయంతి మాట్లా డుతూ.. రాగులు, సజ్జలు, కొర్రలు జొన్నలు, సామ లు తదితర వాటిని ఉపయోగాల గురించి అవ గాహన కల్పించారు. సూపర్‌వైజర్లు సరస్వతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణపై మోసం చేస్తున్న బీజేపీ

రఘునాథపల్లి: పార్లమెంట్‌లో ఎస్సీల వర్గీకరణ బిల్లు పెట్టకుండా బీజేపీ మాదిగలను మోసం చేస్తోందని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కో ఇన్ చార్జ్ జేరిపోతుల సుధాకర్‌మాదిగ ధ్వజమెత్తారు. బుధవారం మహాజన సోషలిస్ట్ పార్టీ మండల ఇన్ చార్జ్ సుంచు సురేందర్‌మాదిగ ఆధ్వర్యంలో మం డల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు బీజేపీ వైఖరిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్‌మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణమాదిగ నాయకత్వంలో 28 ఏళ్లుగా జరుగు తున్న మాదిగల పోరాటాన్ని గుర్తించి అనేక రాష్ట్రా లు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినా కేంద్రంలోని బీజేపీ వర్గీకరణ చేయకుండా నాన్చుడు దోరణి అవలంబిస్తుందన్నారు. వర్గీకరణ సాధనలో భాగంగా ఈ నెల 31న తలపెట్టిన చలో కలెక్టరేట్ల ముట్టడికి ఎమ్మార్పీఎస్, అనుబంధ సం ఘాలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు.

మాదిగల చేతిలో బీజేపీకి గుణపాఠం తప్పదు

స్టేషన్‌ఘన్‌పూర్: ఎస్సీ వర్గీకరణ విషయంలో మోసం చేస్తున్న బీజేపీకి మాదిగలు, మాదిగ ఉపకు లాల చేతిలో తగిన గుణపాఠం తప్పదని మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చాడ ఏలియా అన్నారు. డివిజన్ కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 28 ఏళ్లుగా ఎస్సీల వర్గీకరణ కోసం ఉద్యమిస్తున్నా పాలకులకు పట్టడం లేద న్నారు. ఈనెల 31న ఎంఎస్పీ ఆధ్వర్యంలో కలెక్ట రేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నామని, మాదిగలు, మాదిగ ఉపకులాల వారు అధిక సం ఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఎంఎస్పీ నాయకులు నలిమెల నాగరాజు, గోవిందు ఇసాక్, గాదె శ్రీధర్, గుర్రం నవీన్, మేడ స్వామి, గుండె యాదగిరి,ప్రభుదాస్, రాజు, శ్రీనివాస్, సుధాకర్ పాల్గొన్నారు.



రఘునాథపల్లిలో మాట్లాడుతున్న సుధాకర్

పాల నాణ్యతపై దృష్టి సారించాలి

జనగామ రూరల్: పాడి రైతులు పాల నాణ్యతపై దృష్టి సారించి అధిక లాభాలు పొందాలని రాష్ట్ర పా ల నాణ్యత కంట్రోల్ అధికారి బి.రమేష్ అన్నారు. జనగామ పాల శీతలీకరణ కేంద్రంలో డీడీ ధన్‌రాజ్ ఆధ్వర్యాన బుధవారం పాడి రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. పాడి పశువులకు మంచి పాల ప్రొటీన్లు కలిగిన గడ్డి వాడితే పాల ఉత్పత్తి పెరుగుతుందని, పశువులను నిత్యం శుభ్రమైన నీటితో కడిగి మినరల్ మిక్చర్, క్యాల్సియం పెట్టాలని చెప్పారు. పెద్ద, చిన్న పశువు లకు నాలుగు నెలలకు ఒకసారి నట్టల నివారణ మందు వేసి ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసు కోవాలన్నారు. డాక్టర్ల సలహాలు, సూచనలు పాటిం చి వైద్య పరీక్షలు చేయించాలని చెప్పారు. కార్యక్ర మంలో జిల్లా మేనేజర్ హరికృష్ణ, బీఎంసీయూ మేనేజర్ లింగారెడ్డి, లక్ష్మి పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

- ఏడీఏ పరశురామ్

దేవరుప్పుల : ఆయిల్‌పామ్ సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని వ్యవసాయ శాఖ పాలకుర్తి సహాయ సంచాలకులు పరశురామ్ అన్నారు. బుధవారం నీర్మాల గ్రామంలో ఎడమ రాంమోహన్‌రెడ్డి 25 ఎకరాల్లో చేస్తున్న ఆయిల్ పామ్ సాగును పరిశీలించారు. ఎకరానికి 57 మొక్క లు నాటాలని, మొక్కమొక్కకు మధ్య దూరం 9 మీటర్లు ఉండేలా చూడాలని సూచించారు. ఆసక్తి ఉన్న రైతులకు ప్రతి మొక్కకు ఇరవై రూపాయల సబ్సిడీని ప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. ఆయన వెంట ఏఈఓ రామగిరి సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

సమాధుల అడ్డాగా మార్చకండి

దేవరుప్పుల: మండలంలోని ధర్మాపురం కూడలిలో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం ఆనుకొని సమాధుల అడ్డాగా మార్చకుండా అధికారులు చర్యలు తీసు కోవాలని నవజ్యోతి యూత్ క్లబ్ అసోసియేషన్ ప్రతినిధి తాళ్లపల్లి ఎల్లేష్ కోరారు. ఈ మేరకు బుధ వారం మండల తహసీల్దార్ ఎడ్ల రవీందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ స్థలంలో అక్ర మంగా నిర్మిస్తున్న ఓ వ్యక్తి స్మారక విగ్రహ నిర్మాణ పనులను సత్వరమే ఆపకుంటే సమాధుల అడ్డగా మారే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజశేఖర్, సుధాకర్, రాకేష్,సంపత్, బర్ల యాద గిరి, బజ్జూరి ప్రశాంత్ నర్ర అఖిల్, ఖమ్మంపాటి బన్నీ, మహేష్ వీరస్వామి, కార్తీక్ పాల్గొన్నారు.

పరామర్శ

నర్మెట: మండలకేంద్రానికి చెందిన కొన్నె వరమ్మ (65) అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం మృతిచెందింది. కాగా, బాధిత కుటుంబ సభ్యు లను బుధవారం పరామర్శించిన సర్పంచ్ ఆమె దపు కమలాకర్‌రెడ్డి గీత దంపతులు రూ. 5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. బాలకృష్ణ, మహేం దర్, వెంకటయ్య, తిరుపతి, సాయిలు ఉన్నారు.

పెంచిన ధరలు తగ్గించాలి



పాలకుర్తి: కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని తెలంగాణ ఉద్యమ కారుడు తూతిక ప్రకాశ్ డిమాండ్ చేశారు. పెంచిన ధరలకు నిరసనగా ఆయన భద్రచాలం నుంచి చేప ట్టిన జనచైతన్య బైక్ యాత్ర బుధవారం పాలకుర్తికి చేరింది. ఈ సందర్భంగా సర్పంచ్ వీరమనేని యాకాంతరావు ఆహ్వానించారు. అనంతరం ప్రకాశ్ మాట్లాడుతూ కేంద్రం పెంచిన ధరలతో సామ్యాను లపై భారం ఏర్పడిందన్నారు. ధరలు తగ్గించేవరకు యాత్ర కొనసాగుతుందని అన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు పుస్కూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు ఎడవెల్లి పురుషోత్తం, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి. సర్వర్‌ఖాన్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కడుదుల కర్నాకర్‌రెడ్డి, జీడి మనోహర్, వీరమనేని గోపి, కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన గూడ్స్ వెహికిల్

- ఒకరికి గాయాలు

తరిగొప్పుల: టైర్లు పంక్చర్ కావడంతో గూడ్స్ వాహనం అదుపుతప్పి ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టగా ఒకరికి తీవ్రగాయాలైన సంఘటన మండ లంలో హుస్నాబాద్–జనగామ రహదారిపై బుధ వారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం.. గూడ్స్ వాహనం వంటనూనె క్యాన్ల లోడ్‌తో విజయవాడ నుంచి మంచిర్యాలకు వెళ్తుం ది. ఈ క్రమంలో తరిగొప్పుల మండల పరిధి బొత్త లపర్రె శివారులో గూడ్స్ వాహనం టైర్లు పంక్చర్ కావడంతో అదుపుతప్పి రోడ్డు పక్కన పార్కు చేసిన ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ద్విచక్రవాహ నంపై కూర్చున్న బొత్తలపర్రెకు చెందిన ముండావర్ బాలాజీకి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని వెంటనే కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

సంక్షిప్తంగా

ఘనంగా స్వయంపాలన దినోత్సవం

కొడకండ్ల: మండలంలోని రామవరం ఉన్నత పాఠ శాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరిం చి బుధవారం స్వయంపాలన దినోత్సవ వేడుక లను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా డీఈఓగా కార్తీక్, హెచ్ఎంగా మానస, ఉపాధ్యా యులుగా సన, స్రవంతి, యమున, శ్రీరాం, రాకే ష్, యాకూబ్‌లు వ్యవహరించారు. అనంతరం జరిగిన పదో తరగతి వీడ్కోలు కార్యక్రమంలో గ్రామానికి చెందిన పూజారి ముప్పిరాల రఘువర్ద నాచార్యులు విద్యార్థులకు జామెట్రీ బాక్సులు, పెన్నులు పంపిణీ చేశారు.

జయప్రదం చేయండి

చిల్పూరు: కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధా నాలను అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 5న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్ర మాన్ని జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్ పిలుపునిచ్చారు. మండ లంలోని కృష్ణాజీగూడెంలో బుధవారం రైతు సం ఘం సమావేశం పార్టీ మండల కార్యదర్శి సాదం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. సాదం పర మేష్, నారబోయిన భిక్షపతి, చంద్రయ్య, రాజు, భీమయ్య, పోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

జనగామరూరల్/దేవరుప్పుల/బచ్చన్నపేట/ పాలకుర్తి/దేవరుప్పుల/తరిగొప్పుల: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగం గా చిరుధాన్యాలపై పాఠశాలలు, అంగన్‌వాడీ కేం ద్రాల్లో బుధవారం అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఐసీడీఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లు లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. కాగా, జన గామ పట్టణంలోని స్టేషన్ రోడ్డు ఉన్నత పాఠశాల లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసర చన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కన బర్చిన వారికి బహుమతులు అందజేశారు.

సింగరాజుపల్లిని మండల కేంద్రంగా మార్చాలి

దేవరుప్పుల: ప్రజాప్రయోజనార్థంతో పాటు పరిపాలన సౌలభ్యం కోసం సింగరాజుపల్లిని మం డల కేంద్రంగా ఏర్పాటు చేయాలని పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ మండల అధ్యక్షుడు జోగు భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండల తహసీల్దార్ ఎడ్ల రవీందర్‌రె డ్డికి ఆయన వినతి పత్రం అందజేసి మాట్లాడారు. సింగరాజుపల్లి కేంద్రంగా లింగాలఘనపురం, దేవ రుప్పుల, గుండాల మండలాలకు చెందిన పలు గ్రామాలను విలీనం చేస్తే సకల సౌకర్యాలకు మెరు గవుతుందన్నారు. నరేంద్ర ,పవన్, రంజిత్ , జోగు ఉదయ్,శ్రీశైలం, నవీన్, కర్రె శ్రీకాంత్ , శేఖర్, అర్జున్, మహేష్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నర్మెట: మండలకేంద్రంలోని 4వ వార్డులో ఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ. లక్షతో 30 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ ఆమెడపు కమ లాకర్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. సురేష్, మహేందర్, బాలకృష్ణ, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

తరిగొప్పుల: మండలంలోని మరియపురంలో సెయింట్ ఆన్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపాల్ సెల్వమేరి ఆధ్వర్యంలో బుధవారం గ్రా డ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా 120 మంది యూకేజీ విద్యార్థులకు గ్రా డ్యుయేట్స్ పత్రాలను అందజేశారు. పదో తరగతి విద్యార్థులకు విద్య, సాంస్కృతిక పోటీలు నిర్వ హించి గెలుపొందిన వారికి బహుమతులు అంద జేశా రు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభినందనీయం

దేవరుప్పుల: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న బాలికల సంరక్షణ కోసం స్వచ్ఛంద సంస్థ తోడ్పాటు అభినందనీయమని హెచ్ఎం శ్రీలత అన్నారు. బుధవారం మండలంలోని కామారెడ్డి గూడెం, పెద్దమడూరు హైస్కూల్ బాలికలకు కాస్పియన్ ఫౌండేషన్ హైదరాబాద్ సహకారంతో ఉపాధ్యాయురాలు టి.నిహారిక ఏడాదికి సరిపోను న్యాప్కిన్స్, ప్యాంటీస్ అందించారు. ఉపాధ్యాయు లు, యాజమాన్య కమిటీ సభ్యులు ఉన్నారు.

నియామకం

చిల్పూరు: మండలంలోని లింగంపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కండ్లకోలు బాలరాజు బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా నియా మకమయ్యారు. ఈ మేరకు బుధవారం పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి సింగపురం ఇందిర నియా మక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాల రాజు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు నూతి శ్రీకాం త్ గౌడ్ ఆదేశాల మేరకు పార్టీ బలోతానికి కృషి చేస్తానని తెలిపాడు.

చెక్కు అందజేత

దేవరుప్పుల: సీఎం సహాయ నిధితో మంత్రి ఎర్ర బెల్లి దయాకర్‌రావు బాధితులకు అండగా నిలుస్తు న్నారని సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం నీర్మాలలో బండ రామచంద్రారెడ్డికి రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఉపసర్పంచ్ ఎండి అన్వర్, పీఏసీఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ దయాకర్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నరసింహులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకు ప్రభుత్వం కృషి

దేవరుప్పుల: అన్ని వర్గాల ప్రజల అంధత్వ నివార ణకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుం దని వైస్ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం సింగరాజుపల్లిలో కంటివె లుగు శిబిరాన్ని సర్పంచ్ గోపాలుదాసు మల్లేష్‌తో కలిసి ప్రారంభించారు. తహసీల్దార్ రవీంద్‌రెడ్డి, ఉపసర్పంచ్ బుచ్చిరెడ్డి, శిబిర వైద్యులు అనిల్‌కు మార్, బొబ్బిలి, జెసికా పాల్గొన్నారు.

నవాబుపేట ఆలయంలో గరుడముద్ద

లింగాలఘణపురం: మండలంలోని నవాబుపేట కోదండరామస్వామి ఆలయంలో బుధవారం గరు డసేవ కార్యక్రమంలో భాగంగా గరుడ ముద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 30 జరిగే కోదండరామస్వామి కల్యాణోత్సవ తంతులో భాగంగా దేవతల ఆహ్వానంలో నిర్వహించే గరుడ సేవలో భక్తులకు గరుడ ముద్ద ప్రసాదం అందిం చారు. వేదపండితులు లక్ష్మీనర్సింహ్మాచార్యులు వేదమంత్రోచ్చారణలతో కార్యక్రమం నిర్వహిం చారు. సర్పంచ్, భక్తులు పాల్గొన్నారు.

పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీ

జనగామ రూరల్/జఫర్‌గఢ్: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సర్పంచ్ తాటికాయల అశోక్, హెచ్ఎం లచ్చిరాం అన్నారు. ఈ మేరకు జనగామలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల, జఫర్‌గఢ్‌లోని హిమ్మత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి 10/10 జీపీఏ సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎంపీటీసీ సభ్యురాలు యార నీలమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ యార మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

బచ్చన్నపేట: కేసిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ మల్ల వరం సత్యనారాయణ రెడ్డి గుండె పోటుతో బుధ వారం మృతి చెందాడు. ఆయన ఆకస్మికంగా మృ తి చెందడంతో గ్రామస్తులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కాగా, సర్పంచ్ దివ్యారెడ్డి, కౌన్సిలర్ అర వింద్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు హరిప్రసాద్ బాధిత కుటుంబీకులను పరామర్శించారు.